11-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

“మధురమైన పిల్లలూ - ఈ చదువు చాలా చవకైనది మరియు సహజమైనది, పదవి యొక్క ఆధారము పేదరికము లేక సంపన్నతపై కాదు, చదువుపై ఉంటుంది, అందుకే చదువుపై పూర్తి అటెన్షన్ పెట్టండి”

ప్రశ్న:- జ్ఞానీ ఆత్మల మొదటి లక్షణము ఏమిటి?

జవాబు:- వారు అందరితోనూ అతి మధురముగా వ్యవహరిస్తారు. కొందరితో స్నేహము, కొందరితో శత్రుత్వం పెట్టుకోవడము - ఇది జ్ఞానీ ఆత్మల లక్షణము కాదు. తండ్రి శ్రీమతము ఏమిటంటే - పిల్లలూ, అతి మధురంగా అవ్వండి. ప్రాక్టీస్ చేయండి - ఆత్మనైన నేను ఈ శరీరాన్ని నడిపిస్తున్నాను, ఇప్పుడు నేను ఇంటికి వెళ్ళాలి.

పాట:- నీవు ప్రేమ సాగరుడవు... (తూ ప్యార్ కా సాగర్ హై...)

ఓం శాంతి. పిల్లలు ఎవరి మహిమను విన్నారు? నిరాకారుడైన అనంతమైన తండ్రిది. వారు జ్ఞాన సాగరుడు, ఉన్నతోన్నతమైనవారు, వారినే ఉన్నతోన్నతమైన తండ్రి అని అంటారు. పరమ శిక్షకుడు అనగా జ్ఞాన సాగరుడు అని కూడా అంటారు. ఈ మహిమ మన తండ్రిదేనని ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు, వారి ద్వారా పిల్లలైన మన అవస్థ కూడా అదే విధంగా తయారవ్వనున్నది. వారు అత్యంత గొప్ప తండ్రి, వారు సాధువు-సన్యాసి ఏమీ కారు. వీరు అనంతమైన తండ్రి, నిరాకారుడైన పరమపిత పరమాత్మ. వీరు మన అనంతమైన తల్లి-తండ్రి, పతి, సర్వస్వమూ అని పిల్లలైన మీ బుద్ధిలో ఉంది, అయినా ఆ నషా స్థిరంగా ఉండడం లేదు. పిల్లలు పదే-పదే మర్చిపోతారు. వీరు ఉన్నతోన్నతమైన మరియు అత్యంత మధురాతి-మధురమైన తండ్రి, వారిని అందరూ అర్ధకల్పం స్మృతి చేస్తారు. లక్ష్మీ-నారాయణులను అంతగా స్మృతి చేయరు. భక్తుల భగవంతుడు ఒక్క నిరాకారుడే, వారినే అందరూ స్మృతి చేస్తారు. అయితే కొందరు లక్ష్మీ-నారాయణులను, కొందరు గణేశుడు మొదలైనవారిని నమ్మేవారు ఉంటారు, అయినా కానీ వారి నోటి నుండి ‘ఓ భగవంతుడా’ అన్న మాటే వెలువడుతుంది. ‘ఓ పరమాత్మా’ అన్న మాట తప్పకుండా అందరి నోటి నుండి వెలువడుతుంది. ఆత్మ వారిని తలచుకుంటుంది. దైహిక భక్తులు దైహికమైన వస్తువులను తలచుకుంటారు, అయినా కానీ ఆత్మ ఎంత పితావ్రతగా ఉంటుందంటే, తన తండ్రిని తప్పకుండా తలచుకుంటుంది. దుఃఖంలో ఉన్నప్పుడు - ఓ పరమాత్మా అన్న మాట వెంటనే వెలువడుతుంది. ఆ పరమాత్మ నిరాకారుడని తప్పకుండా అర్థం చేసుకుంటారు కానీ వారి మహత్వం గురించి తెలియదు. ఇప్పుడు వారు మన సమ్ముఖంలోకి వచ్చారు కావున ఇప్పుడు మీకు వారి మహత్వం గురించి తెలుసు. వారు స్వర్గ రచయిత. మనల్ని సమ్ముఖంగా చదివిస్తున్నారు. ఇదొక్కటే చదువు. ఆ భౌతికమైన చదువులైతే రకరకాలవి ఉంటాయి. ఎవరి మనస్సు అయినా చదువుపై నిమగ్నమవ్వకపోతే దానిని వదిలేస్తారు కూడా. ఇక్కడ ఈ చదువులో ధనం మొదలైనవాటి విషయమేమీ లేదు. ఆ గవర్నమెంట్ కూడా పేదవారిని ఉచితంగా చదివిస్తుంది. ఇక్కడ ఉన్నది ఉచితంగా చదువుకునే చదువే, ఇక్కడ ఫీజు ఏమీ లేదు. తండ్రిని పేదల పెన్నిధి అని అంటారు. పేదవారే చదువుకుంటారు. ఇది చాలా సహజమైన మరియు చవకైన చదువు. మనుష్యులు తమను తాము ఇన్స్యూర్ కూడా చేసుకుంటారు. ఇక్కడ కూడా మీరు ఇన్స్యూర్ చేసుకుంటారు. బాబా, మీరు మాకు స్వర్గములో 21 జన్మల ప్రతిఫలాన్ని ఇవ్వండి అని అంటారు. భక్తి మార్గంలో - ఓ పరమపిత పరమాత్మా, మాకు 21 జన్మల కొరకు వారసత్వాన్ని ఇవ్వండి అని అనరు. మనం డైరెక్టుగా మనల్ని మనం ఇన్స్యూర్ చేసుకుంటున్నామని మీకు ఇప్పుడు తెలుసు. ఫలాన్ని ఇచ్చేది ఈశ్వరుడే అనైతే ఎల్లప్పుడూ అంటారు. అందరికీ ఈశ్వరుడే ఇస్తారు. ఏ సాధు-సన్యాసులకైనా లేక మంత్ర-తంత్రాలు చేసేవారికైనా, అందరికీ ఇచ్చేవారు ఈశ్వరుడే. ఇచ్చేవారు ఈశ్వరుడే అని ఆత్మ అంటుంది. దాన-పుణ్యాలు మొదలైనవి చేస్తారు, దానికి కూడా ఫలాన్ని ఇచ్చేవారు ఈశ్వరుడే.

ఈ చదువులో ఖర్చేమీ లేదు. పేదవారిది కూడా అంతే ఇన్స్యూర్ అవుతుంది అని బాబా అర్థం చేయించారు. షావుకారులు లక్ష ఇన్స్యూర్ చేస్తే వారికి లక్షకు తగినంత లభిస్తుంది. పేదవారు ఒక్క రూపాయి చేసి, షావుకారులు 5 వేలు చేసినా, దానికి ప్రతిఫలం అనేది ఇద్దరికీ సమానంగా లభిస్తుంది. పేదవారి కొరకు ఇది చాలా సహజము, ఫీజు ఏమీ ఉండదు. పేదవారు మరియు షావుకారులు, ఇరువురూ తండ్రి నుండి వారసత్వాన్ని పొందేందుకు హక్కుదార్లు. మొత్తం ఆధారమంతా చదువుపై ఉంది. పేదవారు బాగా చదివితే వారి పదవి షావుకారుల కన్నా ఉన్నతమైనదిగా అవుతుంది.

చదువే సంపాదన. ఇది చాలా చవకైన మరియు సహజమైన చదువు. కేవలం ఈ మనుష్య సృష్టి రూపీ వృక్షం యొక్క ఆదిమధ్యాంతాల గురించి తెలుసుకోవాలి, దీని గురించి మనుష్య మాత్రులెవ్వరికీ తెలియదు. త్రికాలదర్శులుగా ఎవ్వరూ అవ్వలేరు. అందరూ అనంతము అని అనేస్తారు. మనుష్య సృష్టికి బీజరూపుడు పరమాత్మ అని భావిస్తారు. ఇది తలక్రిందుల వృక్షము. అయినా మాకు యథార్థ రీతిలో తెలియదు అని అంటారు. తప్పకుండా యథార్థము అయితే తండ్రే తెలియజేస్తారు, వారే జ్ఞాన సాగరుడు. మొత్తం ఆధారమంతా పిల్లలైన మీ చదువుపై ఉంది. ఇప్పుడు మీకు నంబరువారు పురుషార్థం అనుసారంగా తెలుసు. మీరు మాస్టర్ జ్ఞాన సాగరులు. అందరూ ఒకేలా అయితే లేరు. కొందరు పెద్ద నదులుగా ఉన్నారు, కొందరు చిన్న నదులుగా ఉన్నారు. అందరూ తమ-తమ పురుషార్థం అనుసారంగా చదువుతారు. వీరు అనంతమైన తండ్రి అని పిల్లలైన మీకు తెలుసు. వారికి చెందినవారిగా అయి వారి శ్రీమతముపై నడవాలి. కొందరి గురించి - వీరు పాపం పరవశులుగా ఉన్నారు అని అంటారు. మాయకు వశమై తప్పుడు మతాన్ని నడిపిస్తారు. శ్రీమత్ భగవానువాచ ఉంది కదా. దాని ద్వారా శ్రేష్ఠాతి-శ్రేష్ఠమైన దేవీ-దేవతలుగా అవ్వాలి. ఎప్పుడైతే మొదట నిశ్చయం ఏర్పడుతుందో, అప్పుడు శివబాబాను కలవాలి. ఫలానావారికి యథార్థమైన నిశ్చయము లేదని బాబాకు అర్థమైపోతుంది. ఆత్మలకు తండ్రి ఒక్కరే, ఇదైతే అర్థం చేసుకుంటారు కానీ వారు వీరిలోకి వచ్చి వారసత్వాన్ని ఇస్తున్నారు - అన్న ఈ నిశ్చయం కూర్చోవడం చాలా కష్టము. ఎప్పుడైతే ఇది వారి బుద్ధిలో కూర్చుంటుందో మరియు వారు రాసి ఇస్తారో, అప్పుడు బాబా వద్దకు ఆ రాసి ఇచ్చిన దానిని తీసుకురావాలి. అప్పుడు - వీరు చెప్పేది తప్పకుండా కరక్టే, ఇంతకాలం ఏదైతే భావిస్తూ వచ్చామో అది తప్పు అని అర్థం చేసుకుంటారు. ఈశ్వరుడు సర్వవ్యాపి కాదు, వారు అనంతమైన తండ్రి. తప్పకుండా భారత్ కు కల్పకల్పము సంగమయుగంలో అనంతమైన తండ్రి ద్వారా వారసత్వం లభిస్తుంది. సంగమంలో మరియు ఇదే సమయంలో లభించింది, ఇప్పుడు మళ్ళీ లభిస్తుంది - ఇది రాయించాలి. తప్పకుండా తండ్రి సంగమంలోనే వస్తారు, వచ్చి బి.కే.ల ద్వారా స్వర్గ రచనను రచిస్తారు. ఎప్పుడైతే ఇది రాసి ఇస్తారో, అప్పుడు - మీరు ఎవరి వద్దకు వచ్చారు, ఏమి తీసుకునేందుకు వచ్చారు అని వారికి అర్థం చేయించగలుగుతారు.

ఈశ్వరుని రూపమైతే నిరాకారీ. ఈశ్వరుని రూపం గురించి తెలియని కారణంగా బ్రహ్మతత్వము అని అనేస్తారు. వారు బిందువు అని పిల్లలకు అర్థం చేయించడం జరిగింది. పరమాత్మ ఒక బిందువు అన్న ఈ విషయం ఇంకెవరి బుద్ధిలోనూ కూర్చోదు. భృకుటి మధ్యలో నక్షత్రం మెరుస్తుంది అని ఆత్మ గురించి అంటారు. అది చిన్ననిది. కావున పాత్రధారి ఎవరు? అన్నది ఆలోచించాలి. ఇంత చిన్నని ఆత్మలో ఎంతటి అవినాశీ పాత్ర నిశ్చితమై ఉంది! ఎవరైనా ఈ విషయాల లోతుల్లోకి వెళ్తే, అప్పుడు వారికి అర్థం చేయించాలి. నేను 84 జన్మలు తీసుకున్నాను అని మీ ఆత్మ అంటుంది, ఆ పాత్ర అంతా చిన్నని బిందు రూప ఆత్మలో ఇమిడి ఉంది, అది మళ్ళీ ఇమర్జ్ అవుతుంది. ఈ విషయం వింటే మనుష్యులు ఆశ్చర్యపోతారు. ఈ విషయం గురించి ఎవరూ అర్థం చేసుకోరు. మన 84 జన్మలు రిపీట్ అవుతాయి. ఇది తయారై-తయారుచేయబడిన డ్రామా. ఆత్మలో ఏ విధముగా పాత్ర నిశ్చితమై ఉంది అన్నది విని మనుష్యులు ఆశ్చర్యపోతారు. తప్పకుండా ఆత్మనైన నేను ఈ విధంగా అంటాను - ఆత్మనైన నేను ఒక శరీరాన్ని వదిలి ఇంకొకటి తీసుకుంటాను. నా ఈ పాత్ర నిశ్చితమై ఉంది, ఇది డ్రామానుసారంగా రిపీట్ అవుతుంది. ఈ విషయాలను బలహీన బుద్ధికలవారు ఎప్పుడూ ధారణ చేయలేరు. నేను 84 జన్మలు తీసుకుంటూ పాత్రను అభినయిస్తాను, శరీరాన్ని ధరిస్తాను అన్నది స్మరిస్తూ ఉండాలి. ఎప్పుడైతే ఈ స్మరణ నడుస్తూ ఉంటుందో అప్పుడు - వీరు పూర్తి త్రికాలదర్శులు మరియు ఇతరులను కూడా త్రికాలదర్శులుగా తయారుచేసే పురుషార్థాన్ని చేస్తున్నారు అని అంటారు. అర్థం చేయించేందుకు కూడా పిల్లల్లో ధైర్యము ఉండాలి. అంధులకు చేతికర్రగా అయి నిద్ర నుండి మేల్కొల్పాలి.

మేల్కొండి ప్రేయసులారా, ఇప్పుడు కొత్త ప్రపంచం స్థాపనవుతుంది. పాత ప్రపంచ వినాశనము జరుగుతూ ఉంది. మీరు త్రిమూర్తులైన బ్రహ్మ-విష్ణు-శంకరుల పేర్లు వినలేదా? బ్రహ్మ ద్వారా స్థాపన జరుగుతుంది. వీరంతా బ్రహ్మకుమారులు-కుమారీలు కదా. బ్రహ్మ ఒక్కరే ఒంటరిగా చేయరు కదా. ప్రజాపితతో పాటు తప్పకుండా బ్రహ్మకుమారులు-కుమారీలు ఉంటారు. వీరి తండ్రి కూడా తప్పకుండా ఉంటారు, వారు వీరికి నేర్పిస్తారు. వీరిని (బ్రహ్మను) జ్ఞాన సాగరుడు అని అనరు. బ్రహ్మ చేతిలో శాస్త్రాలను చూపిస్తారు. కానీ పరమపిత పరమాత్మ వీరిలోకి వచ్చి వీరి ద్వారా అన్ని వేద-శాస్త్రాల సారాన్ని తెలియజేస్తారు. బ్రహ్మ శాస్త్రాల సారాన్ని వినిపించరు, వారు ఎక్కడ నుండి నేర్చుకున్నారు? వారికి తండ్రి లేక గురువు ఎవరో ఉంటారు కదా. ప్రజాపిత అంటే తప్పకుండా మానవుడే అవుతారు మరియు వారు ఇక్కడే ఉంటారు, వారు ప్రజలను రచించేవారు. వారిని క్రియేటర్, జ్ఞాన సాగరుడు, నాలెడ్జ్ ఫుల్ అని అనరు. జ్ఞాన సాగరుడు పరమపిత పరమాత్మయే. వారు వచ్చి ప్రజాపిత బ్రహ్మ ద్వారా చదివిస్తారు. దీనిని

జ్ఞాన కలశము అని అంటారు. మొత్తం ఆధారమంతా ధారణపై ఉంది. ఇన్స్యూర్ చేసుకోండి, చేసుకోకపోండి, అది మీపై ఆధారపడి ఉంది. బాబా అయితే చాలా మంచి రీతిలో ఇన్స్యూర్ చేస్తారు. వారు ఇన్స్యూరెన్స్ మ్యాగ్నెట్, భక్తి మార్గంలో కూడా, అలాగే జ్ఞాన మార్గంలో కూడా. భక్తి మార్గంలో ఆత్మలందరూ తండ్రిని - బాబా, వచ్చి మమ్మల్ని దుఃఖం నుండి విడిపించండి అని తలచుకుంటారు. తండ్రి వారసత్వాన్ని ఇస్తారు - అయితే శాంతిధామానికి లేక సుఖధామానికి పంపిస్తారు. ఎవరికైతే శాంతి వారసత్వం లభించేది ఉందో, వారు కల్ప-కల్పమూ అదే శాంతి వారసత్వాన్ని తీసుకుంటారు. మీరు ఇప్పుడు సుఖ వారసత్వాన్ని తీసుకునేందుకు పురుషార్థం చేస్తున్నారు. ఇందులో చదవాలి మరియు చదివించాలి. ఏ విధంగా తండ్రి మధురాతి మధురమైనవారో, అలాగే వారి రచన కూడా మధురాతి మధురమైనది. స్వర్గము ఎంత మధురమైనది! స్వర్గము పేరును అందరూ తీసుకుంటారు. ఎవరైనా మరణిస్తే స్వర్గస్థులయ్యారు అని అంటారు. అంటే తప్పకుండా నరకంలో ఉండేవారు, ఇప్పుడు స్వర్గములోకి వెళ్ళారు. అలా వెళ్ళరు, కానీ అలా అంటారు. తప్పకుండా వారు నరకములో ఉండేవారు కదా అని మీరు రాయించాలి. ఇది నరకము, మరి వారిని ఇక్కడికి పిలిచి, వారికి తినిపించే ప్రయత్నం ఎందుకు చేస్తారు. పిత్రులను పిలుస్తారు కదా. ఆత్మలను పిలవడము అంటే పిత్రులను పిలవడము. మీరేమో ఆ పిత్రులందరి యొక్క తండ్రిని పిలుస్తారు. ఆత్మలందరి యొక్క తండ్రి కూర్చుని మిమ్మల్ని చదివిస్తారు. మీరు ఎంత గుప్తమైన సైన్యము, శివ శక్తులు. శివుడైతే నిరాకారుడు కదా. శక్తులైన మీరు వారి పిల్లలు. శక్తి ఆత్మలోకి వస్తుంది. మనుష్యులు దైహిక శక్తిని చూపిస్తారు, మీరు ఆత్మిక శక్తిని చూపిస్తారు. మీది యోగబలము. యోగము జోడించడంతో మీ ఆత్మ పవిత్రముగా అవుతుంది. ఆత్మలోకి పదును వస్తుంది. మీ అందరిలో కల్లా మమ్మా యొక్క జ్ఞాన ఖడ్గము చాలా పదునైనది. ఇదేమీ స్థూలమైన ఖడ్గానికి సంబంధించిన విషయము కాదు.

నాలో జ్ఞాన శంఖ ధ్వనిని చేసేటువంటి మంచి శక్తి ఉందని ఆత్మకు జ్ఞానముంది. నేను శంఖ ధ్వనిని చేయగలను. నేను శంఖ ధ్వనిని చేయలేను అని కొందరు అంటారు. తండ్రి అంటారు, జ్ఞానమనే శంఖ ధ్వనిని చేసేవారు నాకు అతి ప్రియమైనవారు. నా పరిచయాన్ని కూడా జ్ఞానం ద్వారానే ఇస్తారు కదా. అనంతమైన తండ్రిని స్మృతి చేయండి, ఇది కూడా జ్ఞానాన్ని ఇచ్చినట్లే కదా! తండ్రిని స్మృతి చేయాలి, ఇందులో నోటితో మాట్లాడాల్సినది ఏమీ లేదు, తండ్రి మనకు జ్ఞానాన్ని ఇస్తున్నారు అని లోలోపల భావించాలి. తండ్రి అంటారు, మీరు తిరిగి వెళ్ళాలి. నన్ను స్మృతి చేసినట్లయితే మీ వికర్మలు వినాశనమవుతాయి. భగవానువాచ - మన్మనాభవ. కావున తప్పకుండా వారు నిరాకారుడే అవుతారు కదా. సాకారంలో ఉన్నవారు - నన్ను స్మృతి చేయండి అని ఎలా అంటారు? నిరాకారుడే అంటారు - ఓ ఆత్మల్లారా, నన్ను స్మృతి చేయండి, నేను మీ తండ్రిని. నన్ను స్మృతి చేసినట్లయితే అంతమతిని బట్టి గతి ఏర్పడుతుంది. ఆత్మలైన మీరు ఈ శరీరము ద్వారా - జీవాత్మల్లారా, మీ తండ్రిని స్మృతి చేయండి అని అంటారు. తండ్రి కూడా ఆత్మలతో - మన్మనాభవ అని చెప్తారు. ఆత్మలైన మీరు నా వద్దకే రావాలి. దేహీ-అభిమానులుగా అవ్వాలి. మంచి రీతిలో ప్రాక్టీస్ చేయాలి - ఆత్మనైన నేను ఈ శరీరాన్ని నడిపించేవాడిని. ఇప్పుడు నేను తిరిగి తండ్రి వద్దకు వెళ్ళాలి. తండ్రి అంటారు - నడుస్తూ-తిరుగుతూ, లేస్తూ-కూర్చుంటూ నన్ను స్మృతి చేయండి. ఎవరైతే అశాంతిని వ్యాపింపజేస్తారో వారు తమ పదవిని భ్రష్టం చేసుకుంటారు. ఇందులో చాలా-చాలా మధురంగా అవ్వాలి. పాట కూడా ఉంది కదా - ఎంత మధురమైనవారు, ఎంత ప్రియమైనవారు, శివ భోళా భగవానుడు... వారి పిల్లలైన మీరు కూడా భోళా. తండ్రిని స్మృతి చేసినట్లయితే స్వర్గానికి యజమానులుగా అవుతారని మీరు ఫస్ట్ క్లాస్ మార్గాన్ని తెలియజేస్తారు. ఇంకెవరూ ఇటువంటి వ్యాపారం చేయలేరు. కావున తండ్రిని ఎంతగానో స్మృతి చేయాలి, ఎవరి నుండైతే ఇంతటి సుఖం లభిస్తుందో వారినే - పతిత-పావనా రండి అని తలచుకుంటారు. ఆత్మలు పతితంగా అయ్యాయి, వాటితోపాటు శరీరాలు కూడా పతితంగా అయ్యాయి. ఆత్మలు మరియు శరీరాలు, రెండూ పతితంగా అయ్యాయి. వారైతే ఆత్మ నిర్లేపి, పతితంగా అవ్వదు అని అంటారు. కానీ అలా కాదు, ఒక్క పరమపిత పరమాత్మలో మాత్రమే ఎప్పటికీ మాలిన్యం చేరదు, మిగిలిన వారందరిలోనైతే మాలిన్యం చేరుతుంది. ప్రతి ఒక్కరూ సతో, రజో, తమోలలోకి రావలసిందే. ఈ పాయింట్లన్నింటినీ ధారణ చేసి చాలా మధురంగా అవ్వాలి. కొందరితో శత్రుత్వము, కొందరితో స్నేహము అన్నట్లు ఉండకూడదు. దేహాభిమానంలోకి వచ్చి ఇక్కడే కూర్చుని ఎవరితోనైనా సేవను తీసుకోవడము అంటే అది పూర్తిగా రాంగ్ అవుతుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞానాన్ని స్మరిస్తూ త్రికాలదర్శులుగా అవ్వాలి మరియు తయారుచేయాలి. అంధులకు చేతికర్రగా అయి వారిని అజ్ఞానమనే నిద్ర నుండి మేల్కొల్పాలి.

2. 21 జన్మల కొరకు మీ సర్వస్వాన్ని ఇన్స్యూర్ చేసుకోవాలి. దానితోపాటు జ్ఞానమనే శంఖధ్వనిని కూడా చేయాలి.

వరదానము:- తమ బాధ్యతల భారమంతటినీ తండ్రికి ఇచ్చి సదా నిశ్చింతగా ఉండే సఫలతా సంపన్న సేవాధారీ భవ

పిల్లలు స్వయం ఎంత తేలికగా ఉంటారో, అంతగా సేవ మరియు స్వయము సదా పైకి ఎక్కుతూ ఉంటారు అనగా ఉన్నతిని పొందుతూ ఉంటారు, అందుకే అన్ని బాధ్యతల భారాన్ని తండ్రికి ఇచ్చి స్వయం నిశ్చింతగా ఉండండి. ఏ రకమైన నేను అన్న భారము ఉండకూడదు. కేవలము స్మృతి యొక్క నషాలో ఉండండి. తండ్రితోపాటు కంబైండ్ గా ఉన్నట్లయితే, ఎక్కడైతే తండ్రి ఉంటారో అక్కడ సేవ స్వతహాగానే జరిగి ఉంది. చేయించేవారు చేయిస్తున్నారు కావున తేలికగా కూడా ఉంటారు మరియు సఫలతా సంపన్నులుగా కూడా అవుతారు.

స్లోగన్:- అనంతమైన డ్రామాలోని ప్రతి దృశ్యాన్ని నిశ్చితంగా తెలుసుకుని సదా నిశ్చింతగా ఉండండి.